వర్చువల్‌గా ప్రారంభించి మాట్లాడుతున్న మంత్రి రామ్మోహన్ నాయుడు. హాజరయిన మంత్రులు, ఎంపీలు

38 ఏళ్లుగా పోరాటం..!

• కలగానే శ్రీశైలం నిర్వాసితుల ఉద్యోగాలు

• పాలకులు మారుతున్నా దక్కని వైనం...

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి 38 ఏళ్లు గడిచినా ఇప్పటికీ ఉద్యోగాలు కలగానే మిలిగిపోయాయి. న్యాయం కోసం శ్రీశైలం నిర్వాసితులు పోరాటం సాగిస్తూనే ఉన్నారు. పాలకులు మారుతున్నా తమకు ఉద్యోగాలు దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు...

పోలవరం నిర్వాసితుల మాదిరిగానే ఏళ్లు గడుస్తున్నా శ్రీశైలం నిర్వాసితులకు న్యాయం దక్కడం లేదు. సుమారు 66 గ్రామాల్లో దాదాపు లక్ష ఎకరాలు శ్రీశైలం ప్రాజెక్టు కింద మునిగిపోయాయి. సాగునీరు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా రాష్ట్రానికి మేలు చేసిన ఈ జలాశయం వల్ల నిర్వాసితులైన వారికి ఇప్పటికీ న్యాయం జరగలేదు. శ్రీశైలం వద్ద కృష్ణా నదిపై 1963లో అలాశయం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దీని కింద సుమారు 66 గ్రామాల్లో లక్ష ఎకరాలు మునిగిపోయాయి. 1200 కుటుంబాలు భూములను కోల్పోయారు. 44 రెవెన్యూ గ్రామాలు, 22 మజరా గ్రామాల ప్రజలు నిర్వాసితులయ్యారు. ప్యాకేజీ కింద ఎకరాకు రూ. ఐదు లక్షల పరిహారం కాని లేదా ఇంటికో ఉద్యోగం ఇస్తామని అప్పట్లో హామీ ఇచ్చారు. అయితే నిర్వాసితులు అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల వైపు మొగ్గు చూపారు. హామీల అమలు కోసం 1982 నుంచి నిర్వాసితులు ఉద్యమాలు చేపట్టారు. ఈ మేరకు ప్రభుత్వం 1986లో జీఓ నంబరు 98ను జారీ చేసింది. 1200 మంది ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్నారు. మొదటి జాబితాలో 965 మంది అర్హులుగా ప్రకటించి. 2012లో కేవలం 120 మందికి తాత్కాలిక పద్ధతిలో లస్కర్ ఉద్యోగాలు ఇచ్చారు. గతంలో చంద్రబాబు పాలనలో రెండో జాబితాను తయారు చేయించారు. కానీ నేటికీ ఉద్యోగాలు ఇవ్వలేదు. 2019 సెప్టెంబరు 9 నుంచి 102 రోజులు నందికొట్కూరులోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద రిలే నిరాహార దీక్ష చేశారు. దీక్ష చేపట్టిన 60వ రోజున అప్పటి నీటి పారుదల శాఖ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ శ్రీశైలం నుంచి కర్నూలుకు వెళ్తుండగా కారును అడ్డుకున్నారు. నిర్వాసితులకు స్పష్టమైన హామీ ఇవ్వకుండా అనిల్ కుమార్ అక్కడి నుంచి జారుకున్నారు. దీక్ష కొనసాగితే సమస్య తీవ్రతరం అవుతుందని అప్పటి నంద్యాల ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ రంగంలోకి దిగారు. తప్పకుండా ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. నిర్వాసిత సంఘం నాయకులకు నిమ్మరసం ఇప్పించి దీక్షను విరమింపజేశారు. అయితే ఇప్పటికీ ఉద్యోగాలు ఇవ్వలేదు. ప్యాకేజీకి ఒప్పుకుంటే ఒక్కొక్కరికి రూ.5 లక్షలు ఇస్తామని అప్పటి వైసిపి ప్రభుత్వం చెప్పింది. కానీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగం అయితే నెలకు రూ.15 వేలు జీతం వస్తుంది. ఈ లెక్కన ప్రభుత్వం ఇచ్చే రూ. ఐదు లక్షల ప్యాకేజీ మూడు సంవత్సరాలకే వస్తాయి. ప్రభుత్వాలు మారుతున్నా శ్రీశైలం నిర్వాసితులకు ఉద్యోగాలు మాత్రం దక్కడం లేదు. దీంతో వారు పోరాటం కొనసాగిస్తూనే ఉన్నారు. గత ఏడాది అక్టోబర్ 28న డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌కు వినతిపత్రం అందజేశారు. గతేడాది నవంబర్ 11న ముఖ్యమంత్రి గ్రీవెన్స్‌లోనూ, మంత్రి నారా లోకేష్‌కు వినతిపత్రాలు అందజేశారు. జిల్లా అధికారులకు ఆ ఫిర్యాదులు అందినా తప్పుడు నివేదికలు పంపుతున్నారని నిర్వాసితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఉద్యోగాల కోసం దీక్ష చేస్తున్న శ్రీశైలం నిర్వాసితులు (ఫైల్)

1460 అర్జీలు ఇచ్చాం

శ్రీశైలం నిర్వాసితులకు ఉద్యోగాలు ఇచ్చేలా 1986లో జిఓ 98ను ప్రభుత్వం ఇచ్చింది. న్యాయం చేయాలని ఇప్పటి వరకూ 1460 అర్జీలు వివిధ స్థాయి అధికారులకు ఇచ్చాం. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నిర్వాసితులకు న్యాయం చేయాలి.

- నారాయణ రెడ్డి, శ్రీశైలం నిర్వాసితుల నిరుద్యోగ సంఘం అధ్యక్షులు.

ఎవరూ పట్టించుకునే పరిస్థితి లేదు

శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంలో 12 ఎకరాలు కోల్పోయాను. సెకండ్ లిస్టులో పేరు ఉంది కానీ ఇంత వరకు ఉద్యోగం ఇవ్వలేదు. 2003లో కోర్టుకు వెళ్లాను. అదేవిధంగా అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇచ్చినా ఎవరు పట్టించుకునే పరిస్థితి లేదు. 2004 సెప్టెంబర్ నెలలో 98 జీవో బాధితులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆమరణ నిరాహార దీక్ష చేపట్టాం. అయినప్పటికీ ఇప్పటి వరకు ఉద్యోగ అవకాశం లేదు. నిజమైనటువంటి లబ్ధిదారులను గుర్తించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలి.

- ప్రసాద్ బాబు యాదవ్, పెద్దగుమ్మడాపురం, కొత్తపల్లి మండలం.

ఓర్వకల్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి చర్యలు

- విజయవాడకు రోజువారీగా సర్వీసులు
- కేంద్ర విమానయానమంత్రి రామ్మోహన్ నాయుడు
- కర్నూలు నుంచి విజయవాడకు విమాన సర్వీసులు ప్రారంభం

ప్రజాశక్తి-కర్నూల్ కలెక్టరేట్

ఓర్వకల్ ఎయిర్పోర్ట్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. బుధవారం కర్నూలు ఎయిర్పోర్ట్ లో కర్నూలు నుండి విజయవాడ విమాన సర్వీసులను కేంద్ర విమాన యాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. కర్నూలు ఎయిర్ పోర్టు నుండి రాష్ట్ర పరిశ్రమలు శాఖా మంత్రి టిజి. భరత్ , రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖా మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి, ఎంపీలు బైరెడ్డి శబరి, బస్తిపాటి నాగరాజు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ... కర్నూలు నుంచి విజయవాడకు విమాన కనెక్టివిటీ ఇవ్వడం ఎంతో ఆనందాన్ని ఇస్తోందన్నారు. విజయవాడ - కర్నూలు ఫ్లైట్ ఎప్పుడు వేస్తారని ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఉన్న అందరు ప్రజాప్రతినిధులు అడుగుతూనే ఉన్నారన్నారు.. ఉమ్మడి కర్నూలు జిల్లాలకు, అనంతపురం జిల్లాకు ఈ కనెక్టివిటీ ఎంతో ఉపయోగకరమని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొత్త ఎయిర్‌పోర్ట్‌లను అభివృద్ధి చేయడంపై ప్రత్యేకమైన దృష్టి పెట్టారన్నారు. ఏ రాష్ట్రంలో ఎయిర్‌పోర్ట్స్ అభివృద్ధి చెందని విధంగా అభివృద్ధి చేయాలని, ఒక లాజిస్టిక్స్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్‌ను తయారు చేయాలని, సీఎం ఎంతో పట్టుదలతో ఉన్నారన్నారు. విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి ఇప్పుడు కర్నూలు, కడపలో ప్రతి ఒక్క ఎయిర్‌పోర్టుతో గతంలో కంటే ఈ సంవత్సరం కాలంలో అదనంగా ఫ్లైట్ సర్వీస్‌లు స్టార్ట్ చేసి సుమారు 15శాతం ఎడిషనల్ కెపాసిటీని మన రాష్ట్రం నుండి పెంచామన్నారు. సివిల్ ఏవియేషన్‌లోభోగాపురం, నెల్లూరు, అనంతపూర్, కుప్పం ఇలా రకరకాల ప్రాంతాల్లో కొత్త ఎయిర్పోర్ట్‌లు స్టార్ట్ చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం ఈ సర్వీస్ 3 రోజులు నడిచేలా ప్రారంభించామని, అతిత్వరలో ఏడు రోజులు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కర్నూలు ఎయిర్పోర్ట్ నుంచి అదనపు కనెక్టివిటీలు ఇచ్చేందుకు కూడా పూర్తిస్థాయిలో సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్ శరవేగంగా అభివృద్ధి చేసే దిశగా ముందుకు వెళ్తున్నామన్నారు. ముఖ్యంగా ఓర్వకల్లు నోడ్ లో డ్రోన్ హబ్‌ను తయారు చేయాలని, ఏరోస్పేస్ మాన్యుఫాక్చరింగ్, డిఫెన్స్ తదితర ఇండస్ట్రియల్ సెక్టార్‌ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కర్నూలు ప్రాంతం అభివృద్ధి చెందడంలో ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ కీలక పాత్ర పోసిస్తుందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. కర్నూలు ఎయిర్‌పోర్టు నైట్ ల్యాండింగ్ చేసేందుకు కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కర్నూలు జిల్లా ప్రజలు ఈ సర్వీసును సద్వినియోగం చేసుకొని 100 శాతం ఆక్యుపెన్సీ ఉండే విధంగా సహకరించాలని, ఎయిర్‌పోర్ట్ సేవలను ప్రోత్సహించాలని కేంద్ర మంత్రి విజ్ఞప్తి చేశారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ... కర్నూలు-విజయవాడ విమాన సర్వీసును ప్రారంభించిన ఇండిగో సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. తాము కట్టించిన ఎయిర్‌పోర్ట్‌లో ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా ఇంకా పలు ప్రాంతాలలకు విమాన సర్వీసుల ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు సంబంధించిన ప్రతిపాదనలు పంపుతామని, వాటిని ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రిని కోరారు. కర్నూలు ఎయిర్ పోర్టులో నైట్ ల్యాండింగ్ ఏర్పాటు చేయాలని, ఈ ప్రాంతం ఇండస్ట్రియల్ హబ్ గా మారుతున్నందున రాబోయే కాలంలో ఇది చాలా అవసరమని తెలిపారు. కర్నూలు ఎయిర్ పోర్ట్ నుండి ప్రతిరోజు విమానాలు తిరిగే విధంగా కూడా చర్యలు తీసుకోవాలని, ఉదయం ఏడు గంటలకు ఇక్కడ ఎయిర్ పోర్ట్ నుంచి విజయవాడకు వెళ్లే విధంగా, విజయవాడ నుంచి సాయంత్రం ఐదు గంటలకు కర్నూలు ఎయిర్పోర్ట్‌కు వచ్చే విధంగా విమాన టైమింగ్స్ మార్చాలని మంత్రి కేంద్ర మంత్రిని కోరారు. మంత్రి టిజి. భరత్ మాట్లాడుతూ కర్నూలు ఎయిర్పోర్టులో నైట్ ల్యాండింగ్ ఏర్పాటుకు కూడా కృషిచేయాలని మంత్రి కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ జోన్ ఉండడం వల్ల చాలామంది పారిశ్రామికవేత్తలు తరచుగా ప్రయాణించాల్సిన అవసరం ఉంటుందన్నారు.

తొలి టిక్కెట్‌ను ప్రారంభిస్తున్న మంత్రులు జనార్దన్‌రెడ్డి, భరత్, ఎంపీలు శబరి, నాగరాజు, ఎమ్మెల్యే గౌరు, జెసి నవ్య

సమ్మె విరమించాలని

అధికారుల బెదిరింపులు

- సమ్మె విచ్ఛిన్నానికి పాల్పడితే ఆత్మహత్యలే శరణ్యం
- మున్సిపల్ కార్మికుల హెచ్చరికలు - 57వ రోజుకు సమ్మె

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

సమ్మె విరమించాలని, లేకుంటే ఉద్యోగ నుంచి తొలగిస్తామని, టెంట్ ఎత్తేస్తామని, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కార్మికులను బెదిరించారు. సమస్యలు పరిష్కరించకుంటే ఆత్మహత్యలు చేసుకుం టామని మున్సిపల్ కాంట్రాక్టు ఇంజనీరింగు కార్మికులు పెట్రోల్ బాటిళ్లు పట్టుకుని బుధవారం నిరసన తెలిపారు. ఇంజనీర్ మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల జీతాలు పెంచాలని చేస్తున్న సమ్మె 57వ రోజుకు చేరింది. ప్రభుత్వ అధికారులు పిలిచి సమ్మెను విరమింప చేయాలని లేక పోతే తమలను విధుల నుంచి తొలగిస్తామని బెదిరిస్తూ బుధ వారం టెంటు తీయాలని మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులు పిలిపించి చెప్పారు. మీరు తొలగించకపోతే మేమే బలవం తంగా తొలగిస్తామని బెదిరించారు. 57 రోజులుగా ఎవరికి ఇబ్బంది కలిగించకుండా మా హక్కుల కోసం పోరాడుతున్న ఇంజనీర్ కార్మికులకు న్యాయం చేయకుండా సమ్మెను నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నారని కార్మికులు విమర్శించారు. ఈ విధంగా బలవంత ప్రయత్నాలకు పాల్పడితే కార్మికులంతా ఆత్మహత్యలు చేసుకుంటామని మాకు న్యాయం జరిగేంత వరకు పోరాటం కొనసాగుతుందని జిల్లా అధ్యక్షుడు మనోహర్, నగర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, మధు, ఆంజనేయులు మద్ది భాయ్, సువర్ణ కార్మికులు హెచ్చరించారు.

పెట్రోలు బాటిళ్లు చేతపట్టుకుని నిరసన చేపడుతున్న కార్మికులు

పార్కును ప్రారంభిస్తున్న మంత్రి భరత్. పక్కన ఎంపీ నాగరాజు

ఉద్యానవనాల అభివృద్ధికి చర్యలు

- బుధవారపేట పార్కు ప్రారంభోత్సవంలో టిజి.భరత్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరంలోని ఉద్యానవనాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టిజి. భరత్ అధికారులను ఆదేశించారు. బుధవారం 16వ వార్డు బుధవారపేటలోనిదామోదరం సంజీవయ్య మైదానంలో నడకబాట, ఓపెన్ జిమ్, కిడ్స్ ప్లే ఎక్యూప్‌మెంట్స్, పచ్చదనం, సుందరీకరణ పనులను మంత్రి టిజి. భరత్, ఎంపీ బస్తిపాటి నాగరాజు, నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ.. బుధవారపేట ప్రాంతంలో జనాభా ఎక్కువ ఉన్నప్పటికీ సేద తీరేందుకు ఒక్క అహ్లాదకరమైన ప్రదేశం లేదని, దీనిని దృష్టిలో ఉంచుకుని చేపల గుంత మైదానంలో రూ.31.4 లక్షలు వెచ్చించి అభివృద్ధి చేశామన్నారు. నగర పరిధిలో అన్ని పార్కుల అభివృద్ధికి కృషి చేస్తామని, ప్రాధాన్యత క్రమంలో ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఎస్.శివమ్మ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఇంచార్జ్ ఎస్ఇ. శేషసాయి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్‌రెడ్డి, డిఇఇ మనోహర్‌రెడ్డి, ట్రైనీ ఎఇ రాంమోహన్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ఫలాలపై ఆరా తీసిన జడ్‌పి సిఇఓ

ప్రజాశక్తి-సి బెళగల్

ఏడాది పాలనపై ప్రజలకు చేయాల్సిన సంక్షేమ ఫలాలు, అందాల్సిన పథకాలు వంటి వాటిపై సిఇఓ నాసరరెడ్డి బుధవారం సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ముందుగా గ్రామాల్లో సందర్శించి ప్రజలతో మమేకం అయ్యారు. దీపం,పెన్షన్, వైద్య సేవలు, రేషన్,సేవలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఆర్‌టిసి సేవలు, రెవిన్యూ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సంబందించిన అధికారులకు సూచించారు. పంచాయతీ అధికారులు, సిబ్బంది గ్రామాల్లోకి ప్రతి రోజు ఉదయం ఏడు గంటలకు వెళ్లాలని ప్రజలతో ఉండాలని అన్నారు.ఏడాది పాలనలో ప్రజలకు సంతృప్తి చెందే సేవలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాణెమ్మ, డిప్యూటీ ఎంపిడిఓ బేగ్, ఎఓశ్రీనివాసులు, పిఆర్‌ఎఇ వెంకటప్రకాష్, ఆర్ డబ్ల్యుఎస్ ఎఇ గోనె నాయక్ పాల్గొన్నారు.

వ్యక్తి దారుణ హత్య

-కుడి కాలును నరికి పోలీస్ స్టేషన్ వద్ద పారేసిన దుండగులు
-వివాహేతర సంబంధమే కారణం

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

వివాహేతర సంబంధం ఓ వ్యక్తి దారుణ హత్యకు దారి తీసింది. కర్నూలు రూరల్ మండలం, సూదిరెడ్డిపల్లె గ్రామంలో మంగళవారం రాత్రి సుమారు 10 గంటలకు శేషన్న తన ఇంట్లో నిద్రిస్తుండగా నిందితులు నలుగురు రాత్రి ఇట్టి వద్దకు వచ్చి మూసి ఉన్న తలుపులను పగలగొట్టి లోపలికి ప్రవేశించి రాడ్లు, కర్రలతో, కత్తులతో దాడి చేసి దారుణంగా హత్య చేశారని మతుని భార్య, కూతురు తెలిపారు. హత్య చేసిన అనంతరం మృతుని కాలును నరికి సూదిరెడ్డిపల్లె గ్రామం నుంచి తాలూకా పోలీస్ స్టేషన్ వరకు మోటార్ సైకిల్‌పై ప్రదర్శనగా తీసుకువెళ్లి పోలీస్ స్టేషన్ సమీపంలో కాలును పడేశారు. హత్య చేసిన దుండగులు ఇప్పటికే నలుగురు పోలీసులు అదుపులో ఉన్నట్లు సమాచారం. వివాహేతర సంబంధం, గతంలో తగాదాలు ఉన్నట్లు పోలీసులు భావిస్తున్నారు. దారుణ హత్యకు గురైన శేషన్న కుటుంబీకులు తమ ఇంటి సమీపంలో ఉన్న మహిళతో వివాహేతర సంబంధం ఉందని అనుమానంతో తమ భర్తను దారుణంగా హతమార్చారని శేషన్న భార్య, కూతుర్లు తెలిపారు. మూడు రోజుల క్రితం తాలూకా పోలీస్ స్టేషన్లో శేషన్న పై తమను వేధిస్తున్నాడని వివాహేతర సబందం ఉన్న మహిళ భర్త ఫిర్యాదు చేశారు. గతంలో శేషన్నకు పలుసార్లు చెప్పినా ఆయన ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో ఇరు కుటుంబాలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసుకున్నారు. రాజీ పేరుతో చర్చలు జరుపుతూనే మరోవైపు ఇలాంటి దారుణ హత్యకు పాల్పడ్డారని, దీనికి పోలీసుల నిర్లక్ష్యం స్పష్టంగా కల్పిస్తోందని శేషన్న కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. హత్యకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని కుటుంబీకులు కోరుతున్నారు. ఈ హత్య ఘటనతో గ్రామంలో భయభ్రాంతులు, విషాదఛాయలు అలుముకున్నాయి. కర్నూలు తాలుకా పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. డెడ్ బాడీని పోస్టుమార్టం నిమిత్తం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మరిన్ని వివరాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది.

సిఎం డప్పు కొడితే మా కడుపు నిండదు

-డప్పుపెన్షన్ రూ.7 వేలకు పెంచాలి
-ఎపిడికెఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి. ఆనంద్ బాబు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మాట్లాడుతున్న ఎండి ఆనంద్‌బాబు

ఈనెల 1న పింఛన్లు పంచే సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి డప్పుకొట్టి అలరించినట్లుగా పేపర్లలో చూశామని, ఆయన కొడితే మా కడుపు నిండదని, డప్పు కళాకారులకు పింఛను రూ.7 వేలకు పెంచి డప్పు గౌరవించాలని ఎపి డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండి. ఆనంద్ బాబు కోరారు. బుధవారం కర్నూలు కార్మిక కర్షక భవనంలో ఎపి డికెఎస్ జిల్లా కమిటీ సమావేశం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు జె.మద్దిలేటి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండి.ఆనంద్‌బాబు, జిల్లా కార్యదర్శి బి.కరుణాకర్ మాట్లాడారు. 50 సంవత్సరాలు నిండిన డప్పు కళాకారులంతా ఆశతో ఆన్‌లైన్ ఎప్పుడు విడుదలవుతుందా అని పెన్షన్ కోసం ఎదురు చూస్తున్నారన్నారు. పింఛన్ ఆన్‌లైన్‌ను వెంటనే విడుదల చేయడంతో పాటు, డప్పు కళాకారుల పింఛన్ వయసును 45 సంవత్సరాలకు తగ్గించాలన్నారు. కథాకళి, భరతనాట్యం, కూచిపూడి కళాకారుల లాగా సామాజిక వృత్తి కళాకారులైన డప్పు కళాకారులకు రూ 7,000 పింఛన్ పెంచాలన్నారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇచ్చిన హామీ ఇప్పటికీ నెరవేరలేదని ఇప్పటికైనా డప్పు కళాకారులు అందరికీ డప్పు, గజ్జలు, డ్రెస్సు ఇచ్చి డప్పు పండగ నిర్వహించాలన్నారు. ప్రభుత్వ పథకాల ప్రచారంలో డప్పు కళాకారులకు ప్రధానమైన అవకాశాన్ని కల్పించాలని, కర్నూలు జిల్లా లాంటి ప్రాంతంలో కొనసాగుతున్న అంటరానితనాన్ని నిర్మూలించేందుకు డప్పు కళాకారుల ద్వారా ప్రత్యేక ప్రచారాన్ని నిర్వహించాలన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసమై ఈనెల 3 నుండి 9 దాకా సచివాలయాల ముందు ఆందోళన నిర్వహించి, 9 నుండి 20 దాకా మండల కార్యాలయాల ముందు ఆందోళన నిర్వహించాలన్నారు. అప్పటికీ ప్రభుత్వ స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా మరింత పెద్ద ఎత్తున డప్పే ఆయుధంగా ఉద్యమించేందుకు సిద్ధం కావాలన్నారు. సమావేశంలో ఎపిడికెఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గర్జిఅంజి, బైరాపురం కృష్ణ, ముక్కురన్న, జిల్లా సహాయ కార్యదర్శులు నాగరాజు, దస్తగిరి, జయరాజు, సుధాకర్, జిల్లా కమిటీ సభ్యులు చిన్నరాజు, ఎం.దస్తగిరి, రామకృష్ణ, ప్రకాశం, హనుమంతు, నరసన్న, భగవంతు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి విడుదలకు గళమెత్తిన రైతులు

-రాయలసీమ పట్ల ప్రభుత్వ వివక్షతను ఎండగట్టిన ప్రజాసంఘాలు.
-కర్నూలు జలవనరుల శాఖ కార్యాలయం దగ్గర ధర్నా

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

శ్రీశైలం బ్యాక్ వాటర్‌ను రాయలసీమ సాగుభూములకు వదలాలని రైతులు గళమెత్తారు. హెచ్ఎల్‌సి, ఎల్ఎల్‌సిలకు, పోతిరెడ్డిపాడు నుంచి నీటిని విడుదల చేసి పంటలను కాపాడమని ప్రభుత్వానికి లేఖ పంపినా ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ బుధవారం ధర్నా నిర్వహిస్తున్నామని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి తెలిపారు. ప్రకృతి కనికరించి తుంగభద్ర శ్రీశైలం ప్రాజెక్టులకు జూన్ నెలలోనే వరదలు వచ్చినా తుంగభద్ర డ్యామ్ నుండి ఎల్ఎల్‌సి, హెచ్ఎల్‌సి ఆయకట్టుకు లేదా శ్రీశైలం రిజర్వాయర్ వెనక జలాల నుండి రాయలసీమ ప్రాజెక్టులకు నీళ్ళు విడుదల చేయకుండా రాయలసీమ పట్ల వివక్షతతో పాలకులు వ్యవహరించడం విడనాడాలన్నారు. తక్షణమే రాయలసీమ ప్రాజెక్టులకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కర్నూలు జలవనరుల శాఖ ఛీఫ్ ఇంజనీర్ కార్యాలయం వద్ద రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో రాయలసీమ ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించాయి. ఈ సంవత్సరం మే నెలలోనే వర్షాలు రావడంతో ఉమ్మడి కర్నూలు జిల్లాలో లక్షలాది ఎకరాలలో రైతులు పంటలు సాగు చేశారన్నారు. అయితే తీవ్ర వర్షాభావాల వల్ల వేసిన పైర్లు ఎండిపోతున్న నేపథ్యంలో తుంగభద్ర డ్యాం గేట్లను తక్షణమే మార్చాలని గత సంవత్సరమే సాగునీటి రంగ నిపుణులు ప్రభుత్వానికి నివేదించినప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. తుంగభద్ర డ్యామ్ లో 80 టీఎంసీలకు అదనంగా వచ్చే నీటినంతా దిగువకు నదిలోకి విడుదల చేయవలసిన పరిస్థితి నేడు ఏర్పడిందన్నారు. తుంగభద్ర డ్యామ్ లోకి వచ్చిన నీటిని నదిలోకి విడుదల చేయడానికి సిద్ధమైన పాలకులు ఎల్ఎల్‌సి ఆయికట్టు హెచ్ఎల్‌సి ఆయకట్టుకు నీరు విడుదల పట్ల నిర్లక్ష్యంగా చూపడాన్ని ధర్నా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రజాస్వామ్య హక్కుల వేదిక నాయకులు బస్తిపాడు రామకృష్ణారెడ్డి తీవ్రంగా నిరసించారు. శ్రీశైలం రిజర్వాయర్లో 22 నాటికే 854 అడుగుల్లో 90 టిఎంసిల నీరు చేరినప్పటికీ పోతిరెడ్డిపాడు నుండి తెలుగుగంగ, ఎస్ఆర్‌బిసికి, కేసి కెనాల్ కు నీటిని విడుదల చేయకుండా, వేసిన పంటలు ఎండుతుంటే వాటిని కాపాడకుండా ఎందుకు ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని కేసీ కెనాల్ పరిరక్షణ సమితి నాయకులు బెక్కం రామసుబ్బారెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు. శ్రీశైలం రిజర్వాయర్ లో వరద ఉన్న 30 రోజుల్లో నీటిని రాయలసీమ ప్రాజెక్టులకు తరలించకపోతే కృష్ణా జలాలంతా సముద్రం పాలవుతున్న విషయం అందరికీ తెలిసిందే అయినా, పాలకులు కృష్ణా జలాలు సముద్రంపాలు చేయడానికైనా ఇష్టపడుతున్నారన్నారు. రాయలసీమకు నీరు ఇవ్వడానికి ఇష్టపడడం లేదంటే పాలకులు రాయల సీమకు ఎంత ద్రోహం చేస్తున్నారో అవగతమవుతుందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమాఖ్య కర్నూలు జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు ఘాటుగా విమర్శించారు. శేషగిరి, శ్రీహరి మాట్లాడారు. జన విజ్ఞాన వేదిక జాతీయ నాయకులు మియా ఉద్యమ గీతంతో పాలకులకు చురకలు అంటించారు. అనంతరం ప్రజాఘాల నాయకులు ఎస్ఇకి వినతిపత్రం అందజేవారు.

ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న బస్తిపాడు రామకృష్ణారెడ్డి

రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న బ్రహ్మారెడ్డి, ప్రసాద్‌శర్మ , తదితరులు

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ఆపాలి

-ప్రజా ఆరోగ్య వేదిక రౌండ్ టేబుల్ లో వక్తల డిమాండ్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ఆపాలని కర్నూలు పింగళి సూరన్న తెలుగుతోటలో మంగళవారం ప్రజా ఆరోగ్య వేదిక జిల్లా కన్వీనర్ బిఎల్ఎన్ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్‌లో వక్తలు డిమాండ్ చేశారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ బ్రహ్మారెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య విద్యను అందించే బాధ్యత నుంచి క్రమంగా దూరం చేయడంలో భాగంగానే పిపిపి విధానాన్ని తీసుకువస్తుందని అన్నారు. అందులో భాగంగా ఎపి ప్రభుత్వం 17 మెడికల్ కాలేజీలను పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్ (పిపిపి) పేరుతో ప్రైవేటు సంస్థలకు ఇవ్వడం అంటే వైద్య రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టి వైద్యాన్ని పేదలకు దూరం చేయడమేనని అన్నారు. గత ప్రభుత్వం నిర్మించిన 17 మెడికల్ కాలేజీలలో పది మెడికల్ కాలేజీలను పిపి మోడ్ కింద ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం సరైంది కాదన్నారు. ప్రైవేటైజేషన్ తర్వాత ఫీజులు సామాన్యులకు అందుబాటులో ఉండవని, భారీగా పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రైవేటైజేషన్ 1500 ఎంబిబిఎస్ సీట్లను ప్రభావితం చేస్తుందని ఎస్సీఎస్టీబీసీ వైద్య విద్య దూరమవుతుందని అన్నారు. చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిని అపోలో హాస్పిటల్‌కు అప్పగించిన తర్వాత సేవల ఖర్చులు కూడా గణనీయంగా పెరిగా యన్నారు. ప్రభుత్వం వైద్య రంగాన్ని క్రమేణ విస్మరించడానికి ఇలాంటి ప్రయత్నాలు జరుగుతున్నాయని, దీన్ని అందరూ వ్యతిరేకించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హనీఫ్, జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి ఖాజా హుస్సేన్, మెడికల్ రెప్స్ యూనియన్ నాయకులు వెంకట్, పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు వర్మ, తదితరులు పాల్గొన్నారు.

బి తాండ్రపాడులో సుపరిపాలన తొలి అడుగు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్ : కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కెడిసిసి బ్యాంకు చైర్మన్ డి విష్ణువర్ధన్ రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఆదేశాల మేరకు కర్నూలు మండలం బి తాండ్రపాడు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు' డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన పథకాలను అభివద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్, క్లస్టర్ ఇంచార్జి యేసు రాజు, బి తాండ్రపాడు గ్రామ సర్పంచి జయన్న, ఎంపిటిసి మద్దిలేటి, జిజిహెచ్ హాస్పిటల్ మెంబర్ రామాంజనేయులు, ఉమ్మడి కర్నూలు జిల్లా నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ విజయకుమార్, బిసి సెల్ పార్లమెంట్ అధ్యక్షులు సత్రం రామకృష్ణ ,రాము, గౌసియా బేగం ,పద్మ ,సుంకులమ్మ రామకృష్ణ ,కిషోర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, బూత్ ఇంచార్జి, యూనిట్ ఇన్చార్జులు, క్లస్టర్ ఇంచార్జిలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

యూరియా కోసం తిప్పలు

ప్రజాశక్తి - దేవనకొండ

దేవనకొండ ఆర్ఎస్కె వద్ద గుంపులుగా ఉన్న రైతులు

దేవనకొండలో రైతులు యూరియా కోసం ఎగబడుతున్నారు. అధిక విస్తీర్ణంలో పత్తి పంట సాగు చేయడం, కొద్దిగా వర్షాలు పడుతుండడంతో కాంప్లెక్స్ ఎరువులు వేసుకోవడానికి రైతులు సిద్ధమయ్యారు. ప్రయివేట్ ఫర్టిలైజర్స్ దుకాణాల వద్ద యూరియా బస్తాలకు మరో బయో మందు లింకు పెట్టడంతో రైతులు వారి వద్దకు వెళ్లి కొనుగోలు చేయలేక ప్రభుత్వ రైతు సేవా కేంద్రం వద్దకు వస్తున్నారు. బుధవారం ఆర్ఎస్కెకు యూరియా బస్తాలు లారీ లోడు రావడంతో ఒక్కసారిగా రైతులు అధిక సంఖ్యలో చేరుకున్నారు. మండలంలో వ్యవసాయ శాఖ గ్రామ అగ్రికల్చర్ అసిస్టెంట్లకు బదిలీలు ఉండడంతో, గ్రామాల్లోని ఆర్ఎస్కెలకు యూరియా, డిఏపి వంటి ఎరువులు సరఫరా లేకపోవడంతో మండలంలోని వివిధ గ్రామాల రైతులు దేవనకొండ ఆర్ఎస్కె వద్దకు అధిక సంఖ్యలో వస్తున్నారు. ఆధార్ కార్డుకు రెండు బస్తాల చొప్పున మాత్రమే ఇస్తున్నారని, తమకు ఎక్కడా సరిపోవడం లేదని పలువురు రైతులు వాపోతున్నారు. గ్రామాల్లోని ఆర్ఎస్కెలకు యూరియా, డిఏపి బస్తాల సరఫరా ఈనెల 5 తర్వాత ఉంటుందని, రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎఒ ఉషారాణి తెలిపారు.

అక్రమ రిజిస్ట్రేషన్‌పై తహశీల్దార్ విచారణ

ప్రజాశక్తి - మంత్రాలయం

విచారణ చేపడుతున్న తహశీల్దార్ రమాదేవి

మండలంలోని రచ్చుమర్రి గ్రామానికి చెందిన కడతల వెంకటలక్ష్మికి చెందిన పొలాన్ని కొందరు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని బాధితులు ఫిర్యాదు మేరకు బుధవారం తహశీల్దార్ కె.రమాదేవి విచారణ చేపట్టారు. గత శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. తహశీల్దార్ రమాదేవి, ఆర్ఐ జనార్దన్ రావు, మండల సర్వేయర్ అశోక్ కుమార్‌లు రిజిస్టర్ డాక్యుమెంట్ నెంబర్ 90/2004 ద్వారా సర్వే నెంబరు 451/ఎ1లో 0.42 సెంట్ల భూమిపై ఇరువర్గాలు కడతల వెంకటలక్ష్మి, మజ్జిగ రామదాసుల పొలం పత్రాలు పరిశీలించారు. ఇందులో మజ్జిగ రామదాసు పొలం పత్రాల్లో రామదాసు పేరు కాకుండా వేరే పేరు ఉండడంతో 'నీకు పొలంతో సంబంధం లేదని తహశీల్దార్ రమాదేవి సూచించారు. కడతల వెంకటలక్ష్మి పత్రాలు సక్రమంగా ఉన్నాయని తెలిపారు. విచారణ జరిపి నివేదిక తయారు చేయాలని ఆర్ఐ జనార్దన్ రావు, మండల సర్వేయర్ అశోక్‌లను ఆదేశించారు. నివేదికను ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌కు పంపుతామని చెప్పారు. సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వికలాంగ సంస్థాల, రైతు కడతల నరసింహులు, చుట్టు పక్కల ఉన్న భూముల రైతులు ఉన్నారు.

కుళ్లిన గుడ్లు, ఉడికీ ఉడకని అన్నం

- చిన్నారులెలా తినేది..? - మున్సిపల్ ఛైర్మన్ లోకేశ్వరి ఆగ్రహం

ప్రజాశక్తి - ఆదోని

అన్నాన్ని పరిశీలిస్తున్న ఛైర్మన్ లోకేశ్వరి

కుళ్లిన గుడ్లు, ఉడికీ ఉడకని అన్నం, నీళ్ల చారు.. చిన్నారులు ఎలా తింటారని మున్సిపల్ ఛైర్పర్సన్ సి.హెచ్.లోకేశ్వరి ఏజెన్సీ నిర్వాహకులపై మండిపడ్డారు. బుధవారం పట్టణంలోని కలికిన పేట మున్సిపల్ హైస్కూల్లో మధ్యాహ్న భోజన నిర్వహణను ఆమె పరిశీలించారు. ఇక్కడ మీ పిల్లలకు ఇలాగే వడ్డిస్తారా అంటూ నిలదీశారు. రుచి పాడైనంటే ముక్కు వడ్డనే దుర్వాసన వస్తోందని, పేద పిల్లలంటే ఎంత చులకన అంటూ అసహనం వ్యక్తం చేశారు. 400 మంది విద్యార్థులు చదివే హై స్కూల్‌లో నిర్వహణ ఇలా ఉంటే ఎలా అంటూ ప్రధానోపాధ్యాయులు ఉరుకుందప్పను ప్రశ్నించారు. పద్ధతి మార్చుకోకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఏజెన్సీ మార్పుతో కొత్తవారు వచ్చారని, దీనివల్ల ఇబ్బంది ఏర్పడిందని, శ్రద్ధ చూపకపోతే ఎలా అంటూ ప్రధానోపాధ్యాయులును నిలదీశారు. ఏజెన్సీ నిర్వహణ మారినా పిల్లల బాగోగులు చూసుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఛైర్మన్ తెలిపారు. పట్టణంలోనే ఇలా ఉంటే గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అంటూ ఆందోళన వ్యక్తం చేశారు.

రోడ్డు నిబంధనలు పాటించండి : ఎస్ఐ

ప్రజాశక్తి - చిప్పగిరి

వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలని ఎస్ఐ ఎపి.శ్రీనివాసులు తెలిపారు. బుధవారం చిప్పగిరిలోని అంబేద్కర్ సర్కిల్‌లో వాహనాలను తనిఖీ చేస్తూ వాహన రికార్డులను పరిశీలించారు. మద్యం తాగి వాహనాలను నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం పలు వాహనాలకు జరిమానా విధించారు. పోలీసులు రామోజీరావు, శంకర్ పాల్గొన్నారు.

11, 12న జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్ - ఆలూరు ప్రాంతీయ కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-ఆలూరు

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ఈనెల 11, 12న కర్నూలులో జరిగే డివైఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్ కోరారు. బుధవారం ఆలూరు జ్యోతిబసు భవన్‌లో సమావేశం నిర్వహించారు. గోవర్ధన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నగేష్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మైనా మాట్లాడారు. స్వాతంత్ర్య సమరయోధులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్, అల్లూరి సీతారామరాజు, అంబేద్కర్ వంటి మహనీయుల స్ఫూర్తితో డివైఎఫ్ఐ పని చేస్తోందని తెలిపారు. దేశంలో యువతను మంచి మార్గంలో నడిపించడానికి నిరంతరం పని చేస్తున్నట్లు చెప్పారు. స్థానికంగా ప్రభుత్వమే పరిశ్రమలు ఏర్పాటు చేసి చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని పోరాడే సంఘం డివైఎఫ్ఐ అని తెలిపారు. ప్రస్తుతం దేశంలో, రాష్ట్రంలో పాలకుల విధానాల వల్ల రోజురోజుకు నిరుద్యోగం పెరిగిపోతోందని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేట్, కార్పొరేట్ పరం చేయడం వల్ల పరిశ్రమలు లేక వారి చదువుకు తగ్గ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లి బతకాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు.

దూర ప్రాంతాలకు వెళ్లలేని వారు కూలీ పని చేసుకుంటూ, ఆటోలు నడుపుకుంటూ బతుకుతున్నారని తెలిపారు. వ్యసనాల వైపు వెళ్తున్నారని, ప్రధానంగా డ్రగ్స్‌కు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని చెప్పారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ, కార్పొరేటీకరణను ఆపాలని డిమాండ్ చేశారు. అలాగే స్థానికంగా గ్రామాల్లో, వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై డివైఎఫ్ఐ నిరంతరం పోరాడుతోందని, భవిష్యత్తులో యువత సహకారంతో డివైఎఫ్ఐ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం డివైఎఫ్ఐ ప్రాంతీయ కమిటీని 15 మందితో ఎన్నుకున్నారు. నూతన ప్రాంతీయ కార్యదర్శిగా మైనా, అధ్యక్షులుగా గోవర్ధన్, ఉపాధ్యక్షులుగా షఫీ, చంద్ర, సహాయ కార్యదర్శులుగా సిద్ధు, కృష్ణ, కోశాధికారిగా విఠల్, మరో 8 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. డివైఎఫ్ఐ నాయకులు భాస్కర్, ఎర్రిస్వామి, పీరా, హుస్సేని, చిన్న పాల్గొన్నారు.

ఎమ్మెల్యే విరుపాక్షిని కలిసిన సిడిపిఒ నరసమ్మ

ఎమ్మెల్యేను కలిసిన ఆలూరు సిడిపిఒ

ప్రజాశక్తి - చిప్పగిరి

ఆలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిగా ఇటీవల బాధ్యతలు తీసుకున్న సిడిపిఒ నరసమ్మ బుధవారం ఎమ్మెల్యే విరుపాక్షిని ఆయన స్వగృహంలో కలిసి శాలువా, పూలమాలతో సన్మానించారు. సిడిపిఒ నరసమ్మ మాట్లాడుతూ... మండలాల్లో చిన్నపిల్లలకు ప్రభుత్వం సరఫరా చేసే పాలు, గుడ్లు, తదితర వస్తువులను సక్రమంగా పంపిణీ చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ... ప్రతి గ్రామంలోనూ అంగన్వాడీ కేంద్రాల్లో విధులు సక్రమంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సిడిపిఒ వెంట శంకరాచారి, సూపర్‌వైజర్లు పద్మావతి, చిప్పగిరి మండల సూపర్‌వైజర్ ఈరమ్మ పాల్గొన్నారు.

కౌతాళంలో కుండపోత వర్షం

- జన జీవనం అతలాకుతలం

ప్రజాశక్తి - కౌతాళం

కౌతాళంలో బుధవారం కుండపోత వర్షం కురిసింది. జనజీవనం అతలాకుతలమైంది. లోతట్టు ప్రాంతంలో రెండు అడుగుల నీటి ప్రవాహం కొనసాగింది. ఆకస్మికంగా గాలివాన ప్రారంభమై భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమైన వర్షం సాయంత్రం 6 గంటల వరకు కురిసింది. దీంతో ఆర్‌టిసి బస్టాండ్, అంబేద్కర్ సర్కిల్, పోలీసు స్టేషన్, అత్తార్ వీధి, మంచాలు వీధి జలమయమయ్యాయి. వాహనాలు ఎక్కడికక్కడే ఆగిపోయాయి. ఇదే సమయంలో వివిధ పాఠశాలల నుంచి పిల్లలు బయటికి రావడంతో ఎలా వెళ్లాలో తెలియక ఎక్కడంటే అక్కడే రోడ్డుపై ఆగి పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. విద్యార్థులు ఇంటికి చేరుకోవడానికి ఎన్నో ఇబ్బందులు పడ్డారు. భారీ వర్షం కురవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. వివిధ గ్రామాల్లో కూడా వర్షం బీభత్సం సృష్టించింది.

జలమయమైన వీధులు

జనరల్ సెక్రటరీగా అనిల్ కుమార్

ప్రజాశక్తి - కౌతాళం

మంత్రాలయం నియోజకవర్గంలో వైసిపి జనరల్ సెక్రటరీగా కౌతాళం మండలం కుమ్మలనూరు క్యాంపు వైసిపి నాయకులు అనిల్ కుమార్‌కు అవకాశం దక్కింది. బుధవారం ఆయన మాట్లాడారు. ఈ అవకాశం కల్పించి నందుకు వైసిపి అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డికి, పదవిని ఇప్పించేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి, టిటిడి ట్రస్ట్ బోర్డ్ మాజీ సభ్యులు వై.సీతారామిరెడ్డికి, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్ రెడ్డికి, నాయకులు వై.ధరణి రెడ్డికి, వైసిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాదచారికి, ఎమ్మెల్యే పిఎ వెంకటరామిరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

కూటమి పాలనలో రాష్ట్రం సుభిక్షం

- ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వరరెడ్డి

ప్రజాశక్తి - నందవరం

కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వరరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మండలంలోని మిట్టసోమాపురం గ్రామంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గురుజాల గ్రామాన్ని సందర్శించి.. రామలింగేశ్వర దేవాలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురుజాల గ్రామస్తులు, నాయకులు ఆయనను పూలమాలతో సన్మానించారు. అనంతరం ఆయన మిట్ట సోమాపురం గ్రామాన్ని సందర్శించారు. నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చిందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం పింఛను పెంచి వృద్ధులకు, వితంతువులకు ఆర్థిక భరోసా కల్పించారని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి గ్రామంలోనూ సిసి రోడ్లు నిర్మించామని తెలిపారు. గ్రామంలో ప్రతి ఇంటికీ తిరుగుతూ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఎంపిడిఒ పుల్లయ్య, తహశీల్దార్ శ్రీనివాసులు, వెలుగు ఎటిఎం రాఘవేంద్ర, పంచాయతీరాజ్ ఎఇ నరసింహులు, ఏపీవో శ్రీనివాసులు, టిడిపి నాయకులు గురుజాల శివారెడ్డి, మిట్టసోమాపురం వీరేష్, మండల అధ్యక్షులు ఖాసీం వలీ, నాగరాజు గౌడ్, రాయచోటి రామకృష్ణారెడ్డి, ధర్మపురం గోపాల్, రాయచోటి సురేంద్ర, కైరవాడి వీరేష్, జకాతి మునాఫ్, ఎన్ఎ.మునాఫ్, నాగలదిన్నె ఉరుకుందు, సత్యారెడ్డి పాల్గొన్నారు. **ఆదోని (రూరల్)** మండలం దిబ్బనకల్ గ్రామంలో ఇంటింటికీ ప్రభుత్వం చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడుకు, నాయకులకు గ్రామంలోని టిడిపి నాయకులు, సర్పంచ్ లక్ష్మన్న, వలమన్న, వెంకటేశులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. మదిరే భాస్కర్ రెడ్డి, టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె కృష్ణమ్మ, సౌదీ రావుఫ్, ఫక్రుద్దీన్, శ్రీకాంత్ రెడ్డి, బుద్ధారెడ్డి, మాజీ కౌన్సిలర్ మల్లికార్జున, గోపాల్ రెడ్డి, జి.హోసల్లి రఘునాథ్ రెడ్డి, ఇస్వి శ్రీనివాసులు, మల్లేశ్వరప్ప, టిడిపి సోషల్ మీడియా కార్యకర్త మదిరే శ్రీనివాస్, పరమేష్, మల్లేష్ పాల్గొన్నారు. **మంత్రాలయం** మండలం చెట్నేహళ్లి గ్రామంలో 'సుపరిపాలనలో తొలి అడుగు'కు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన ఇంటింటికీ తిరిగి లబ్ధిదారులకు కరపత్రాలు అందజేశారు. కూటమి ప్రభుత్వంలో అందించిన సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. టిడిపి నాయకులు చాపల నాగేష్, మేకల మల్లేష్, డీలర్ గోపాల్, గోపాల్ రెడ్డి, చావిడి వెంకటేష్, అశోక్ రెడ్డి, వరదరాజులు, నాగేష్, మల్లేష్, మాలపల్లి లక్ష్మన్న, శివ, చిదానంద పాల్గొన్నారు. **కౌతాళం** మండలం గోతులదొడ్డి, తోవి, కామవరం గ్రామాల్లో టిడిపి సీనియర్ నాయకులు ఉల్లిగయ్య పాల్గొన్నారు. సురేష్ నాయుడు, సతీష్ నాయుడు, శివ, గోవిందు, బసవరాజు, తిక్కయ్య, నబి సాబ్, శంకర్ పాల్గొన్నారు.

మంత్రాలయంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

నందవరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీవీ

ఆదోనిలో మాట్లాడుతున్న భాస్కర్‌రెడ్డి

కౌతాళంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

మాట్లాడుతున్న సిఐ

సైబర్ నేరాలపై అవగాహన

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

పట్టణంలోని జూనియర్ కళాశాలలో బుధవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, సైబర్ నేరాల నియంత్రణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆదోని డీఎస్పీ హేమలత పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ గంటా సుబ్బారావు హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌కు దూరంగా ఉండాలని తెలిపారు. గంజాయి, సిగరెట్, ఇతర మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలను పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు.

శ్రీమఠం పేరుతో మోసం

- రూ.1.15 లక్షలు వసూలు చేసిన వ్యక్తిపై ఫిర్యాదు
- శ్రీమఠం మేనేజర్ శ్రీనివాసరావు

ప్రజాశక్తి - మంత్రాలయం

మంత్రాలయం శ్రీరాఘవేంద్రస్వామి మఠం పేరుతో భక్తుల నుంచి రూ.1.15 లక్షలు వసూలు చేసిన వ్యక్తిపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె.శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం స్థానిక పరిపాలన కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కర్ణాటక రాష్ట్రం రాంనగర్‌కు చెందిన కె.సురేష్ బెంగళూరు, మైసూర్ జాతీయ రహదారిని ఆనుకుని హాసన్ జిల్లా రాంనగర్ వద్ద 252 అడుగుల రాఘవేంద్రస్వామి విగ్రహం ఏర్పాటుకు భక్తుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలిసిందని, విగ్రహం ఏర్పాటులో శ్రీమఠం వారితో కలిసి చేస్తున్నట్లు భక్తులను నమ్మించి మోసం చేస్తున్నారని తెలిపారు. గతంలో శ్రీమఠం పీఠాధిపతులుకు ఆధ్యాత్మిక పర్యటనకు శ్రీమఠానికి హెలిక్యాప్టర్ కొనుగోలు చేసి బహుమతిగా ఇస్తానని ప్రకటనలు చేశారని చెప్పారు. ఇలాంటి మాయమాటలు చెప్పి భక్తుల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేస్తున్నారని ఫిర్యాదు వచ్చిందన్నారు. కె.సురేష్‌కు, శ్రీమఠానికి ఎలాంటి సంబంధమూ లేదని, భక్తులు ఇలాంటి వారి చేతిలో మోసపోవద్దని సూచించారు. భక్తి ముసుగులో మోసాలకు పాల్పడుతున్న సురేష్ లాంటి వ్యక్తులను కఠినంగా శిక్షించాలని కోరుతూ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

IN THE COURT OF THE CIVIL JUDGE II ADDITIONAL (JUNIOR DIVISION): ADONI.
I.A.No.247/2019 in O.S.No.161/2012.

Between:
S. Kiran Babu. ...Petitioner/Plaintiff.

V/s

1. K. Pedda Roshanna
2. S. Jeeviteshwar (Died by L.R.S 4 to 6)
3. M. Raja Sekhar,
4. S. Aruna Kaumari,
5. S. Mythli,
6. S. Krishna Sandeep,

...Respondents/Defendants.

NOTICE TO RESPONDANTS. No.3.

To
R.3.
M. Raja Sekhar, S/o. M. Pedda Anjinaiah, R/o. MARAKATU-Village, Alur-Mandal, Kurnool District.

WHEREAS the above named Petitioner has filed petition U/o.9 Rule 9 and Sec. 151 of C.P.C, to Restoration of above suit, hence filed petition U/Sec-5 of Limitation Act to condone the delay of 10 days in filing the petition. Hence take Notices, if you have got any objection for the above Petition, you may appear before this Hon'ble Court on 01.08.2025, at 10.30 A.M. either in person or through an Advocate and file your objection. If you fail to do so, the Petition will be decided ex-parte.

// BY ORDER OF THE COURT //
V.SRIRAMULU,
B.Com., LL.B., (Spl).,
ADVOCATE FOR PETITIONER, ADONI.
Cell.No.9440244475.

బాలికల వసతి గృహం ఏర్పాటు చేయాలి

- డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి- ఆలూరు

ఆలూరులో బీసీ సంక్షేమ (ప్రీ మెట్రిక్) బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని నాయకులు కోరారు. బుధవారం ఆలూరుకు వచ్చిన డిబిసిడబ్ల్యు అండ్ ఇఒ ప్రసూనకు ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఆమె స్పందించి... త్వరలోనే బీసీ బాలికల వసతి గృహం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మైనా, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు బసవరాజు మాట్లాడారు. వలసలకు నిలయంగా మారిన ఆలూరులో బీసీ (ప్రీ మెట్రిక్) బాలికల సంక్షేమ వసతి గృహం లేక చాలా ఏళ్ల నుంచి 5వ తరగతి వరకే చదివి బాలికలు మధ్యలోనే ఆపేస్తున్నారని తెలిపారు. ఎస్ఎఫ్ఐగా హాలహర్వి, చిప్పగిరి, హోళగుంద, ఆస్పరి, దేవనకొండ మండల, గ్రామీణ ప్రాంతాల్లో సర్వే చేసినట్లు చెప్పారు. కేవలం వసతి గృహం లేకపోవడం వల్లనే పిల్లలను చదివించుకోలేకపోతున్నామని చాలామంది విద్యార్థినుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. వలస వెళ్తే పిల్లలను ఎక్కడ ఉంచి చదివించాలో అర్థం కావడం లేదని.. ప్రస్తుత సమాజంలో చదువుల కోసం పాఠశాలకు వెళ్లి వచ్చే క్రమంలో పిల్లకు ఏదైన జరుగుతుందేమోనని భయాందోళనకు గురవుతున్నారని చెప్పారు. అందుకే చదువులను మధ్యలోనే ఆపేసి దూర ప్రాంతాలకు వలసలు తీసుకెళ్తున్నారని తెలిపారు. ప్రస్తుతం ఇక్కడ ఉన్న ఎస్సీ (ప్రీ మెట్రిక్) బాలికల సంక్షేమ వసతి గృహం 100 మంది విద్యార్థులకు సరిపడ భవనంలో 160 మంది విద్యార్థులు ఉంటూ అవస్థలు పడుతున్నారని చెప్పారు. అదనపు భవనాల కోసం, వసతి గృహం అభివృద్ధికి నిధులు కేటాయించాలని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఆలూరులో బీసీ బాలికల సంక్షేమ వసతిగృహం ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం తహశీల్దార్ గోవింద్ సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. డివైఎఫ్ఐ ప్రాంతీయ అధ్యక్షులు గోవర్ధన్, ఉపాధ్యక్షులు చంద్ర, ఎర్రిస్వామి, ఎస్ఎఫ్ఐ నాయకులు విజయ్, మధు, శివ పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఎంపిడిఒ విజయ లలితకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

రోడ్డు ఎప్పుడు వేస్తారు..?

- సిపిఎం, సిపిఐ, ఎఐటియుసి నాయకులు

ప్రజాశక్తి - హోళగుంద

హోళగుంద, ఢణాపురం రోడ్డుపై 26 కిలోమీటర్ల దూర ప్రయాణమంటే ఇబ్బందిగా ఉందని, రోడ్డు ఎప్పుడు వేస్తారని సిపిఎం జిల్లా నాయకులు హనుమంతు, సిపిఐ, ఎఐటియుసి నాయకులు రంగన్న, వెంకటేష్, సవారప్ప ప్రశ్నించారు. బుధవారం ఎంపిడిఒ విజయ లలితకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆదోనికి వెళ్లేందుకు మండల ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మోకాళ్ల లోతు గుంతలు ఏర్పడడంతో గ్రామస్తులకు అవస్థలు తప్పడం లేదని చెప్పారు. నిత్యం వందలాది వాహనాలు ప్రయాణించే ప్రధాన మార్గం కావడంతో ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నూతన బిటి రోడ్డు వేయాలని కోరారు.

'నాణ్యత ప్రమాణాలు పాటించాలి'

ప్రజాశక్తి - గోనెగండ్ల

గోనెగండ్ల, మండలంలోని గాజులదిన్నె ప్రాజెక్టు వద్ద చేపడుతున్న జలజీవన్ మిషన్ పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని క్వాలిటీ కంట్రోల్ ఎఇ మహేశ్వరి తెలిపారు. బుధవారం గోనెగండ్ల మేజర్ పంచాయతీలో జల జీవన్ మిషన్ పథకం ద్వారా జరుగుతున్న ఒహెచ్ఎస్ ట్యాంకు, పైపులైన్ పనులను, గాజులదిన్నె ప్రాజెక్టు వద్ద జరుగుతున్న ఇంటెక్ వెల్, ఒహెచ్‌బిఎస్ పనులను పరిశీలించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరగా పూర్తి చేయాలని గుత్తేదారులకు సూచించారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ శ్రీనివాసరెడ్డి, కాంట్రాక్టర్ రమణారెడ్డి, అడ్వకేట్ పూజారి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి

- తెలుగు యువత జిల్లా మాజీ అధ్యక్షులు రవి యాదవ్

ప్రజాశక్తి - చిప్పగిరి

యువకులందరూ వ్యసనాలకు దూరంగా ఉండి.. ఎంచుకున్న మార్గాల్లో నడవాలని తెలుగు యువత జిల్లా మాజీ అధ్యక్షులు మేకల రవి యాదవ్ తెలిపారు. బుధవారం పోలీసు స్టేషన్‌లో కొత్తగా వచ్చిన ఎస్ఐ ఎపి.శ్రీనివాసులును మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల, శాలువా వేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలో ఎస్ఐ శ్రీనివాసులు వచ్చాక ప్రశాంత వాతావరణం నెలకొందన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా చేశారని చెప్పారు. మండలానికి ఇలాంటి అధికారి రావడం శుభ పరిణామమని తెలిపారు. మండలంలో ఎక్కడ ఏ సంఘటన జరిగినా ఎస్ఐ తక్షణమే స్పందించి పరిష్కరిస్తున్నందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. టిడిపి సీనియర్ నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, కిరణ్, యంగయ్య, ముద్దప్ప వలీ పాల్గొన్నారు.

బీఎస్పీ జిల్లా అధ్యక్షులుగా సామ్యేల్

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా గుడిపి సామ్యేల్‌ను రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ ప్రకటించారు. బుధవారం పట్టణంలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన అభినందన సభలో ముఖ్యఅతిథిలుగా రాష్ట్ర కార్యదర్శి, రాయలసీమ జోనల్ ఇన్‌ఛార్జీ మంచాల లక్ష్మీనారాయణ నియామకపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన సామ్యేల్‌ను నియోజకవర్గస్థాయి నాయకులు సన్మానించారు. జిల్లా ఇన్‌ఛార్జి గాడి అరుణ్ కుమార్, ఆలూరు నియోజకవర్గ అధ్యక్షులు రామలింగయ్య, ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు ఆరేకంటి నాగరాజు, మంత్రాలయం నియోజకవర్గ అధ్యక్షులు మోహన్, ఆదోని నియోజకవర్గ అధ్యక్షులు ఫయాజ్ బాష, ఎమ్మిగనూరు అసెంబ్లీ ఇన్‌ఛార్జీ అంద్రి బంగారప్ప, బహుజన సమాజ్ పార్టీ జిల్లా సోషల్ మీడియా మాజీ అధ్యక్షులు హనుమన్న పాల్గొన్నారు.

నేడు ప్రయివేట్ పాఠశాలలు బంద్

ప్రజాశక్తి - కౌతాళం

రాష్ట్ర ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యం పిలుపు మేరకు మండలంలోని ప్రయివేట్ పాఠశాలలు బంద్ నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ నాయకులు సయ్యద్ దూద్ బాషా, మైనుద్దీన్, గౌస్ మోద్దీన్, ఆంజనేయులు, సురేష్ తెలిపారు. బుధవారం స్థానిక ఎంఆర్‌సి భవనంలో సిబ్బంది శాంత రాజుకు, ఎంపిడిఒ కార్యాలయంలో ఇఒఆర్‌డి రాజశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ... ప్రభుత్వ అధికారులు సరిగ్గా పరిశీలించకుండానే సొంత నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలపై పాఠశాలలు బంద్ చేసి నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. భీమేష్ పాల్గొన్నారు.

కళ్లకు గంతులు కట్టుకొని నిరసన

ప్రజాశక్తి - ఆదోని

తమ సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ ఇంజినీరింగ్ కాంట్రాక్టు కార్మికులు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన చేపట్టారు. బుధవారం కార్మికుల నిరసన 30వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు పీరా సాహెబ్, సోమన్న, అహ్మద్ మాట్లాడారు. పనులకు బ్రేక్ వేసి గత రెండు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా సమ్మె తీవ్రతను పెంచామన్నారు. చాలా మున్సిపాలిటీల్లో నీళ్లందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చర్చల పేరుతో ప్రభుత్వం జాప్యం వీడి సమస్యలు పరిష్కరించి జిఒ రూపంలో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో నీరు నిలిపివేస్తామని తెలిపారు. నాయకులు, వర్కర్లు కర్రెప్ప, వీరేష్, ఫక్రుద్దీన్, రామాంజనేయులు, ఈరన్న, జెసిబి తిమ్మప్ప, కరీముల్లా, ముకన్న, ఎం.కుమార్ ఉన్నారు.

మాట్లాడుతున్న రైతులు

ఆన్‌లైన్‌లో లభ్యం కాని అడంగల్

- రుణాలిచ్చేందుకు బ్యాంకుల నిరాకరణ - పట్టించుకోని రెవెన్యూ అధికారులు

ప్రజాశక్తి - హోళగుంద

మండలంలోని వంద వాగిలి గ్రామానికి చెందిన 400 మంది రైతుల భూమికి సంబంధించిన ఆన్‌లైన్‌లో అడంగల్, సైట్ లాక్ కావడంతో డిజిటల్ సంతకంతో కూడిన సర్టిఫికెట్లు రావడం లేదని మాజీ సర్పంచి గిరి రెడ్డి, రైతులు సత్యనారాయణ రెడ్డి, కురువ నాగరాజు, జంగం వీరేంద్ర, షేక్షావలీ, గర్జప్ప తెలిపారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు వారు మాట్లాడారు. ఖరీఫ్ సీజన్ ఆరంభం కావడంతో రైతులు పంటలు సాగు చేయడానికి రుణాల కోసం బ్యాంకులకు వెళ్తే రుణాలు ఇచ్చేందుకు వన్-బి అడంగల్ ఇవ్వాలని నిబంధనలు విధిస్తున్నారని తెలిపారు. ఏం చేయాలో తెలియక రైతులు తహశీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని చెప్పారు. ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు తెలిపారు. తహశీల్దార్ నిజాముద్దీన్‌ను వివరణ కోరగా... విచారణ చేసి రైతులకు ఆన్‌లైన్‌లో అడంగల్ వచ్చేలా చూస్తామని తెలిపారు.

రేషన్ బియ్యం సక్రమంగా అందించాలి

- తహశీల్దార్ రామేశ్వర్ రెడ్డి

ప్రజాశక్తి - ఆస్పరి

డీలర్ షాపును తనిఖీ చేస్తున్న తహశీల్దార్ రామేశ్వర్ రెడ్డి

మండలంలోని రేషన్ డీలర్లు ప్రజలకు రేషన్ బియ్యం సక్రమంగా అందించాలని తహశీల్దార్ రామేశ్వర్ రెడ్డి ఆదేశించారు. బుధవారం మండలంలోని శంకరబండ గ్రామంలో ఓ డీలర్ మొహర్రం పండగ సందర్భంగా మూడురోజులే బియ్యం వేసేదని గ్రామంలో చాటింపు వేయించాడని తహశీల్దార్‌కు సమాచారం రావడంతో ఆ గ్రామానికి వెళ్లి తనిఖీ చేశారు. 1 నుంచి 15వ తేదీ వరకు రేషన్ వేయాలని ఆదేశించారు. మండలంలో ఎక్కడైనా రేషన్ షాపుల్లో బియ్యం వేయడం లేదని, డబ్బాలు పెట్టి తూకాల్లో మోసం చేస్తున్నారని తెలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ భీమేష్, ఆర్ఐ రంగస్వామి ఉన్నారు.

సమిష్టి కృషితో జెండా ఎగుర వేస్తాం : వైసిపి

ప్రజాశక్తి - కోసిగి

సమిష్టి కృషితో రాబోయే ఎన్నికల్లో ఎదురులేని శక్తిగా ఎదిగి, వైసిపి జెండా ఎగురవేస్తామని వైసిపి నాయకులు తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి స్వగృహంలో వైసిపి జిల్లా అనుబంధ విభాగాల ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యేను, వైసిపి మండల ఇన్‌ఛార్జీ పి.మురళీ మోహన్ రెడ్డికి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలలతో సన్మానించారు. రానున్న పంచాయతీ ఎన్నికల్లో తిరుగులేని శక్తిగా ఎదిగి వైసిపి జెండా ఎగుర వేస్తామని తెలిపారు.

ఎమ్మెల్యేతో ఉన్న సభ్యులు

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION): ADONI.
I.P.No.6/2023.

Between:
KAMMARA BRAHMAIAH ACHARI. ...Petitioner.

V/s

K.VIJAYA BHASKAR ACHARI, and 13 others, ...Respondents.

GENERAL NOTICE

To
R.1. K.Vijay Bhaskar Achari, S/o. Not known to the Petitioner. Business, R/o. Shop No.7/107, Sai Nirmala Jewellers, Near Sri Neelakanteswara Temple, Yemmiganur Post, Kurnool District.
R.2. B.K. Rama Murthy, S/o. B.K. Ampaiah. Business, R/o. Kanakaveedu Village & Post, Nandavaram-Mandal, Kurnool District.
R.3. B.K. Mallaiah, S/o. Rama Murthy, Business, R/o. Kanakaveedu Village & Post, Nandavaram-Mandal, Kurnool District.
R.4. M. Raju Kumar, S/o. M. Narasimhulu, RMP Doctor, R/o. Kanakaveedu Village&Post, Nandavaram-Mandal, Kurnool District.
R.5. Mala Govindu, S/o. Mala Narasanna, Cultivation, R/o. Kanakaveedu Village & Post, Nandavaram-Mandal, Kurnool District.
R.6. Thimmamdoddi Veeresh, S/o. Seeimakandla Maddaiah, Auto Driver, R/o. Thimmamdoddi Village & Post, C. Belagal Mandal, Kurnool District.
R.7. S.V. Ramesh Achari, S/o. Kondaiah Achari, Gold Smith, Sri Balaji Gold Smith, Near Bus Stand. C.Belagal Mandal, Kurnool District.
R.8. U. Mallikarjuna, S/o. U. Thimmappa, Business, Sri Balaji Bekary & Sweets Shop, Leeja Post&Mandal, Opp: RTC Bus Stand, Jogulamba Gadwal District.
R.9. Lokesh, S/o. not known to the petitioner, Business, IOT C/o. Lokesh Jewellers, Chennamma Circle, Kallur Mandal, Kurnool District.
R.10. U. Lakshmi, W/o. U. Ravi, Auto Driver, Someswara Circle, Indira Nagar, Venkateswara Swamy Temple, Yemmiganur Post, Kurnool District.
R.11. Padmakka, W/o. Yesobu, Business, Sivanna Nagar, D.No.9/1288, Yemmiganur, Kurnool District.
R.12. Alla Bakash, S/o. not known to the Petitoner, Business, R/o.H.No.13-1-79, Chakali Street, Madevilappa Temple, Yemmiganur, Kurnool District.
R.13. K. Nalla Sekhar Achari, S/o. Venkateswarulu, Gold Smith, Shop. No. 193/21, Shroff Bazar, Near Konda Reddy Buruju, Kurnool Town.
R.14. T. Jayagopal, S/o. Theerthamaiah, R/o. Borugulapeta, Rudravaram Village&Mandal, Nandyal District.
Whom so ever it may concern.

Whereas the above named petitioner is made an application to this Court for want of adjudicating the petitioner as Insolvent, if any body have got objection for declaring as Insolvent in favour of Petitioner, you are all here by required to appear before this Court in person or by an Advocate duly authorized on this 23rd day of July, 2025 at 10.30 A.M., in the forenoon to show cause against the application other wise it will be heard and determined exparte.

// BY ORDER OF THE COURT//
SRI.V.SRIRAMULU,
Advocate for Petitioner, ADONI.

రాయలసీమ రైతులపై ప్రభుత్వం చిన్నచూపు

-ఖరీఫ్ పంటలు ఎండిపోయాక నీళ్లిస్తారా ?
-జిల్లా పరిషత్ చైర్మన్ పాపిరెడ్డి ఆగ్రహం

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

రాయలసీమ జిల్లాల రైతాంగం పంటలు ఎండిపోయాక ఖరీఫ్‌కు నీళ్లిస్తారా ? రాయలసీమ రైతులపై ప్రభుత్వం చిన్నచూపు ఎందుకు ? తెలంగాణ, కోస్తాంధ్ర కోసం పనులు చేస్తున్నారా ? అంటూ జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం జిల్లా పరిషత్ చైర్మన్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 854 అడుగుల నీటిమట్టం ఉంటే పోతిరెడ్డి పాడుకు, 810 అడుగులు ఉంటే హంద్రీనీవాకు నీటిని విడుదల చేసి వాడుకోవచ్చని నిబంధనలున్నాయన్నారు. ప్రస్తుతం శ్రీశైలం రిజర్వాయర్ 875 అడుగుల నీటిమట్టం ఉందని, ఖరీఫ్ లో రైతులు సాగు చేసిన పంటలు కర్నూలు, నంద్యాల జిల్లాలో వాడిపోయే పరిస్థితి నెలకొందని, భూగర్భ జలాలు అడుగంటాయని, నేటికి కూడా నీటిని విడుదల జాప్యం ఎందుకు చేస్తున్నారో అర్థం కాని పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. రాష్ట్రంలో ఉండే కూటమి ప్రభుత్వం తెలంగాణ, కోస్తాంధ్ర రైతాంగం కోసమే పని చేస్తుందా ? రాయలసీమ వాసులు రైతులు కాదా ? అని ప్రశ్నించారు. కర్నూలు జిల్లాలో ఖరీఫ్ సాధారణ సాగు 4 లక్షల 22 వేల హెక్టార్లు, ప్రస్తుతం 1.15 హెక్టార్లలో పంటలు సాగు చేశారన్నారు. నంద్యాల ఖరీఫ్ సాగు 2 లక్షల 35 వేల హెక్టార్లు, ప్రస్తుతం 21390 హెక్టార్లలో సాగు చేశారని తెలిపారు. ప్రస్తుతం సాగు చేసిన పంటలకు నీరు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందన్నారు. అధికారులు చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా కళ్ళు తెరిచి రాయలసీమ రైతుల పంటలకు జీవం పోసేలా పోతిరెడ్డి పాడుకు, హంద్రీనీవాకు నీటిని అందించాలని తెలిపారు. హంద్రీనీవా పనులు నిర్దేశించిన సమయానికి పూర్తి చేయడం మానేసి పనుల నెపంతో నీటిని విడుదల చేయడానికి కావాలనే ఉద్దేశపూర్వకంగా చేస్తున్నట్టు అనుమానం వ్యక్తం చేశారు. ఖరీఫ్ సాగు రైతులకు జీవం పోస్తుందని, అలాంటి సీజన్ లో హంద్రీనీవా పనులు నత్తనడకన చేస్తూ రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. ఉన్న నీటిని పవర్ జనరేషన్ కోసం తెలంగాణ ప్రభుత్వం తమ వాటా వాడు కుంటుందని, ఏపి ప్రభుత్వం చోద్యం చూస్తుందని తెలిపారు. రాయలసీమ రైతుల పంటలకు తక్షణమే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

మూకుమ్మడిగా నిరవధిక సమ్మెచేస్తాం

-మంత్రి టిజి.భరత్‌కు కాంట్రాక్టర్ల వినతి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరంలో అభివృద్ధి పనులు చేస్తున్న కాంట్రాక్టర్లు తన సమస్యను పరిష్కరించకపోతే పనులు బంద్ చేసి మూకుమ్మడిగా సమ్మె ప్రకటిస్తామని గ్రేటర్ కర్నూలు కాంట్రాక్టర్స్ సంక్షేమ సంఘం నాయకులు రంగయ్య, తదితరులు చెప్పారు. బుధవారం పరిశ్రమల మంత్రి టిజి భరత్‌ను ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. క్వాలిటీ కంట్రోల్ విషయంగా 2025 ఏప్రిల్ ఒకటి నుండి క్వాలిటీ కంట్రోల్ రిసిప్ట్ లు రాక మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు బిల్లులు చెల్లించక జాప్యం చేస్తున్నారన్నారు. తక్షణమే దీనిపై స్పందించి స్థానికంగా ఉన్న క్వాలిటీ కంట్రోల్ వారికి ఆదేశాలు ఇప్పించి త్వరిత గతిన మాకు క్వాలిటీ కంట్రోల్ రిసిప్ట్ వచ్చేలాగా కృషి చేయాలని కోరారు. ఈ విషయం పై లోకల్ గా ఉన్న క్వాలిటీ కంట్రోల్ వారిని కలవగా వారు మాకు క్వాలిటీ కంట్రోల్ టెండర్ అయిందన్నారు. వర్క్ ఆర్డర్ కూడా అయిందని, అగ్రిమెంట్ లేని కారణంగా తాము క్వాలిటీ కంట్రోల్ రిసిప్టులు ఇవ్వలేమని చెబుతున్నారన్నారు. ఎంతో కష్టానికి ఓర్చి నెలరోజుల్లో పూర్తిచేసిన పనిని మున్సిపల్ కార్పొరేషన్, ఎంబుక్ రికార్డు అప్లోడ్ చేయడానికి మూడు నెలలు పైగా సమయం తీసుకుంటున్నారన్నారు. దీంతో పాటు కమిషనర్ కారణంగా బిల్లులు మరింత జాప్యం జరుగుతున్నాయని, దీనిపై తగు చర్యలకు ఆదేశించి మాకు త్వరత గతిన బిల్లులను అప్లోడ్ చేసి నగర అభివృద్ధిలో భాగస్వాములుగా చేయాలని కోరారు. టెండర్ పర్సంటేజ్ విషయంలో భారీగా లెస్సులు ఉన్న కారణంగా, రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా లెస్ పర్సంటేజీలు ఉన్న కారణంగా దీనిని నియంత్రించుటకు అసోసియేషన్ సభ్యులు అందరం చర్చించుకుని ముందుముందు ఎలాంటి లెస్సులకు పోకుండా క్వాలిటీ పరంగా నాణ్యతలోపించకుండా తమవంతు కర్తవ్యంగా తగు నిర్ణయాలు తీసుకొని మంత్రి ఆదేశాలు పాటిస్తామని తెలిపారు. గత ప్రభుత్వంలో రెండేళ్లు, ప్రస్తుత ప్రభుత్వం ఏడాది మూడేళ్లపాటు బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ప్రభుత్వంతో సంప్రదించి బిల్లల చెల్లింపు విషయంలో జాప్యం జరగకుండా చూడాలన్నారు. మాకు న్యాయం జరగక పోతే తక్షణమే పనులు అన్నింటినీ మూకుమ్మడిగా నిలిపేసి నిరవధిక సమ్మెను ప్రకటిస్తామని మంత్రికి తెలిపారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మాట్లాడుతున్న ఎండి అంజిబాబు

ఈనెల 9న చేపట్టే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు కోరారు. బుధవారం సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ నాయకులు కృష్ణ అధ్యక్షతన కార్మిక కర్షక భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెక్యూరిటీ గార్డ్స్ దేశవ్యాప్తంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకొని వచ్చిన లేబర్ కోడ్స్ వల్ల సెక్యూరిటీ గార్డ్స్ మరింత ప్రమాదంలో పడబోతున్నారని అన్నారు. సెక్యూరిటీ గార్డ్స్ కు కనీస వేతనాలు సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. పని గంటల విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం సవరించడం వల్ల సెక్యూరిటీ గార్డ్స్‌కు మరింత ప్రమాదం ఏర్పడిందని అన్నారు. 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని కోరారు. సిఐటియు నగర నాయకులు బి. రాధాకృష్ణ మాట్లాడుతూ ఈనెల9న సమ్మెను జయప్రదం చేయడం ద్వారా నరేంద్ర మోడీకి బుద్ధి చెప్పాలన్నారు. అనంతరం నూతన సెక్యూరిటీ గార్డ్స్ కన్వీనింగ్ కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. కన్వీనర్ గా కృష్ణ, కో కన్వీనర్ మద్దిలేటి, తాత్కాలిక కమిటీని ఏర్పాటు చేశారు. రాబోవు కాలంలో సెక్యూరిటీ గార్డ్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఇ.రఘురాంశెట్టి, సి. మనోహర్, గౌడు, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

గంధం చంద్రశేఖర్ ఎంపిక పట్ల హర్షం

ప్రజాశక్తి-మద్దికేర

వైసిపి జిల్లా ఎస్‌సి సెల్ విభాగ కమిటీ సభ్యుడిగా గంధం చంద్రశేఖర్‌ను నియమిస్తూ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో కొత్తగా ఎస్సీ సెల్ విభాగ సభ్యుడిగా నియమించిన చంద్రశేఖర్ ను మండలంలోని వైసిపి నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవికి తనను గుర్తించి పార్టీలో జిల్లా స్థాయి పదవీ బాధ్యతలు ఇప్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ఎస్సీలు వైసీపీ వైపు వచ్చేందుకు, తమ వంతు ప్రయత్నం చేస్తానన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి దళితుల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. భవిష్యత్తులో కూడా జగన్‌తోనే, దళితుల సంక్షేమం అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. తమపై నమ్మకంతో జిల్లా బాధ్యతలు అప్పగించినందుకు శక్తి వంచన లేకుండా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు.

విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగ విరమణ

ప్రజాశక్తి-మద్దికేర

మండల విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్ రామాంజనేయులు ఉద్యోగ విరమణ కార్యక్రమం జరిగి నట్లు తెలిపారు. బుధవారం విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలో లైన్ ఇన్‌స్పెక్టర్‌కు సిబ్బంది పూల మాలలు వేసి ఘనంగా సన్మానించారు. హాజరైన సిబ్బంది నాయకులు మాట్లాడుతూ లైన్ఇన్‌స్పెక్టర్ రామాంజనేయులు విధుల్లో సక్రమంగా హాజరవుతూ విద్యుత్తును అడిగిన రైతులకు సమాధానం ఇస్తూ పనిచేసే వ్యక్తి అన్నారు. తనతో పాటు సిబ్బందితో కూడా కలిసి సమన్వయంతో ముందుకు వెళ్లే వ్యక్తిత్వం కలిగిన వాడన్నారు. ఉద్యోగ విరమణ తర్వాత వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆయు రారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గూడూరు ధనంజయుడు, వైసిపి నాయకుడు మల్లికార్జున యాదవ్, విద్యుత్తు సిబ్బంది రైతులు శ్రేయోభిలాషులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

సుపరిపాలనలో తొలి అడుగు

ప్రజాశక్తి-గూడూరు

గూడూరు నగర పంచాయతీలో బుధవారం సిఎం నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు కెడిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం కార్యక్రమం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలలో కూటమి ప్రభుత్వం అధికారం వచ్చి ఏడాది కాలంలో పూర్తి చేసుకున్న సందర్భంగా ఇప్పటివరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలు విజయం సాధించామని, తల్లికివందనం, మహిళకు ఉచిత బస్సు, రైతు భరోసా తదిత కార్యక్రమాలు ప్రభుత్వం చేపడుతుందన్నారు. రాబోయే కాలంలో కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు దూసుకు వెళ్తారని ప్రతి మహిళకు రైతులకు అలాగే ప్రజలకు అండదండలుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రామాంజనేయులు, సృజన్, రేమట వెంకటేష్, కౌన్సిలర్లు బుడ్డంగిలి షాషావలి, రేమట సురేష్, పౌలు, కూరగాయల చాంద్ బాషా, నీటి సంఘం వైస్ చైర్మన్ నాయుడు, స్కూల్ కమిటీ చైర్మన్ కర్ణ తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న కెఇ.శ్యాంకుమార్

పులికొండలో 'సుపరిపాలన తొలి అడుగు'

ప్రజాశక్తి-పత్తికొండ

పత్తికొండ మండలం పులికొండ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమాన్ని పత్తికొండ ఎమ్మెల్యే కెఇ.శ్యామ్‌కుమార్, టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి బుధవారం ప్రారంభించారు. ముందుగా గ్రామంలోని వెలసిన శ్రీ రంగనాథ స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్, తల్లికి వందనం, దీపం పథకం, మెగా డిఎస్‌సి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. రాబోయే రోజుల్లో గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివారెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తిని లోకనాథ్, రామానాయుడు, మండల కన్వీనర్ కడవల సుధాకర్, ప్రమోద్ రెడ్డి, తిమ్మయ్య చౌదరి, రంగప్ప, రాజు తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణాన్ని పరిశీలిస్తున్న డివైఎఫ్ఐ అధ్యక్షులు రాఘవేంద్ర , ఇతర నాయకులు

నాసిరకమైన బ్రిడ్జి కట్టి ప్రజల ప్రాణాలు తీయొద్దు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

నాసిరకమైన బ్రిడ్జి నిర్మించి ప్రజల ప్రాణాలు తీయొద్దని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కర్నూలు- ఉల్లాల ప్రధాన రహదారిలో వాగు దగ్గర నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఈ బ్రిడ్జి నిర్మాణం కోసం గ్రామ ప్రజలు అనేక పోరాటాలు చేసి సాధించుకున్నారని తెలిపారు. అలాంటి బ్రిడ్జి నిర్మాణ పనులు నాసిరకంగా జరుగుతున్నాయని అన్నారు. ఇల్ల నిర్మాణం కోసం వాడే 8 ఎంఎం కడ్డీలు, నాసిరకం ఇసుక, సరిపడా సిమెంట్ వేయకుండా పనులు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాడం ఆడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వేసిన బ్రిడ్జిలు భారీ వర్షాలకు వాగు ఉధృతంగా పారి అనేకమార్లు కొట్టుకపోయిన సందర్భాలు ఉన్నాయని అన్నారు. అలాంటి చోట బ్రిడ్జి వేస్తూ నాసిరకం పనులు చేయడం సరైనది కాదని అన్నారు. శంకుస్థాపన అట్టహాసంగా చేసిన కూటమి నాయకులకు కూటమి ప్రభుత్వానికి ఇవి కనిపించవా అని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ రోడ్లు భవనాల శాఖ జిల్లా అధికారులు వెంటనే స్పందించి నాసిరకం పనులు చేయిస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలన్నారు. బ్రిడ్జి నిర్మాణం కోసం బలమైన ఐరన్ వాడాలని మంచి సిమెంటు మంచి ఇసుకతో బలమైన బ్రిడ్జి నిర్మించాలని ప్రజలకు సురక్షితమైన రవాణా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పరిశీలన బృందంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ప్రకాష్, గ్రామ నాయకులు అంజి, విశ్వనాథ్, రాము, సుధాకర్, రఘువరన్, హరి, మద్దిలేటి పాల్గొన్నారు.